MOVIE TIME
ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
30.09.2024
సోమవారం | మెదక్
www.prajaswaramdaily.com


## వరుణ్ ధావన్, జాన్వీ కపూర్

# కాంబినేషన్ రీపిట్

వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ కాంబినేషన్‌లో గతేడాది వచ్చిన 'బవాల్' సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. వీరిద్దరూ 'సన్నీ సంస్కారికీ తులసి కుమారి' అనే సినిమాతో మరోసారి జతకట్టనున్నారు. ఈ మూవీని శశాంక్ ఖైతాన్ డెరెక్ట్ చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం మొదటి షెడ్యూల్ షూటింగ్ కూడా పూర్తయ్యింది. 'ఓ స్వచ్ఛమైన ప్రేమకథ నేపథ్యంలో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. సన్నీ అనే ఓ యువకుడు తన ప్రియురాలు ప్రేమను గెలుచుకోవడానికి చేసిన ప్రయత్నాల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇందులో తులసి పాత్రలో జాన్వీ, సన్నీగా వరుణ్ కనిపించనున్నారు' అని చిత్రవర్గాలు పేర్కొన్నాయి. సన్యా మల్హోత్రా, అక్షయ్ ఒబెరాయ్ కూడా ఈ మూవీలో నటిస్తున్నారు. కరణ్ జోహార్, అపూర్వ మెహతా నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 18న విడుదల కానుంది. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో కలిసి జాన్వీ నటించిన 'దేవర' థియేటర్లలో సందడి చేస్తోంది.



## సామ్ రింగుల వాచ్ ధర ఎంతో తెలుసా?

అనారోగ్య సమస్య, డైవర్స్ కారణంగా చాలా కారణంగా సమంత మళ్లీ యాక్టివ్ అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వరుస ఫొటోషూట్స్ షేర్ చేస్తోంది. తాజాగా ఆమె నటించిన సిటాడెల్: హనీ బన్నీ వెబ్ సిరీస్‌ను లండన్‌లో ప్రీమియర్ ప్రదర్శించడమే ఇందుకు కారణం! లండన్‌లో జరిగిన వెబ్ సిరీస్ ప్రీమియర్‌కు సిటాడెల్ ఒరిజినల్ వర్షన్ హీరోయిన్ ప్రియాంక చోప్రాతో పాటు సమంత సైతం హాజరైంది. ఈ సందర్భంగా ఆమె చేతికి ధరించిన వాచ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన స్టైలిష్ లుక్‌ను రెట్టింపు చేసేలా ఉన్న ఈ వాచ్ ధర తెలిస్తే నోరెళ్లబెట్టడం ఖాయం. లగ్జరీ బ్రాండ్ బల్గరీకి చెందిన ఈ వాచ్ ధర రూ.45.5 లక్షలని తెలుస్తోంది. ఇది విన్న అభిమానులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇక, సమంత సినిమాల విషయానికి వస్తే.. ఆమె ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' నవంబర్ 7నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. వరుణ్ ధావన్ ప్రధాన పాత్ర పోషించిన ఈ సిరీస్‌ను రాజ్ అండ్ డీకే డెరెక్ట్ చేశారు. అలాగే 'మా ఇంటి బంగారం' అనే సినిమాను కూడా సామ్ నిర్మిస్తోంది.







## మాధురీ దీక్షిత్‌తో తృప్తి డిమ్రి సినిమా..

తృప్తి డిమ్రి.. యానిమల్ సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సంపాదించిన ఉత్తారఖండ్ భామ. తన అందాలు ఆరబోస్తూ టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచింది. ఇటీవలే బ్యాడ్ న్యూజ్ సినిమాతో మరో హిట్‌ను ఖాతాలో వేసుకుంది. బడా దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయిన ఈ ముద్దుగుమ్మ మరో భారీ ప్రాజెక్ట్‌కు సంతకం చేసిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. యానిమల్ బ్యూటీ బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మాధురీ దీక్షిత్‌తో సినిమా చేసేందుకు సైన్ చేసిందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఈ చిత్రాన్ని జల్సా అండ్ తుమ్హారీ సులు ఫేం విక్రమ్ మల్హోత్రా డైరెక్ట్ చేయబోతున్నాడు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రంలో మాధురీ దీక్షిత్ తృప్తి డిమ్రి తల్లి పాత్రలో కనిపించనుందట. ఈ ఏడాది చివరలో షూటింగ్ షురూ కానుండగా.. 2025 వేసవి కానుగా విడుదలకు ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి వరుస సినిమా సక్సెస్‌లతో జోష్ మీదున్న యానిమల్ భామ ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ అభిమానులు, ఫాలోవర్లు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది.




## తెలుగు హీరోయిన్‌కి మిసెస్ ఇండియా అవార్డు..

జెమినీ టీవీ యాంకర్‌గా పని చేసి.. 'నిన్ను చూస్తూ' సినిమాతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు – బెస్ట్ టాలెంట్, బెస్ట్ ఫోటోజెనిక్ ఉప శీర్షికలు మీద అవార్డు అందుకున్నారు. కిరీటం గెలిచిన తర్వాత హేమలత రెడ్డి తన గ్లోరీ కిరీటంతో అంతర్జాతీయ షూట్ చేశారు. గ్లామన్ డైరెక్టర్ మన్ దువా కూడా అక్కడ ఉత్సాహంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. తర్వాత హేమలత రెడ్డి మన్ దువా మేడమ్‌తో కలిసి బటుకేశవరా ఆలయాన్ని సందర్శించారు. కాగా, ఈ నెల 28న హైదరాబాద్‌కి తిరిగి వచ్చిన తర్వాత గచ్చిబౌలిలోని డెక్కన్ సర్రై గ్రౌండ్‌లో గ్రాండ్ సెలబ్రేషన్స్ చేశారు.

## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో ఎంట్రీ

మాస్ మహారాజా రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన తమ్ముడు రఘు తనయుడు మాధవ్ హీరోగా నటిస్తున్న మొదటి చిత్రం 'మిస్టర్ ఇడియట్'. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను గౌరీ రోణంకి డైరెక్షన్‌లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. జేజేఆర్ ఎంటర్ టైన్ మెంట్స్ ఎల్‌ఎల్ పీ పతాకంపై రవిచంద్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ కార్యక్రమంలో హనుమాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ పాల్గొన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ..'రవితేజ ఇండస్ట్రీలో నాలాంటి వారిని ఎంతోమందిని సపోర్ట్ చేశారు. ఈ ఫంక్షన్‌కు పిలిచినప్పుడు మాధవ్‌కు సపోర్ట్ చేయడం నా బాధ్యతగా భావించి వచ్చా. టైటిల్ మిస్టర్ ఇడియట్ అని చెప్పగానే నాకు ఇడియట్ సినిమా చూసిన రోజులు గుర్తొచ్చాయి. నేను కూడా చంటిగాడిలా ఫీలయ్యేవాడిని. ఆ సినిమాలో హీరోయిజం కొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. రవితేజ స్థాయికి మాధవ్ చేరుకోవాలని కోరుకుంటున్నా. మిస్టర్ ఇడియట్ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా' అని అన్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999